## అనాధ ఆడబిడ్డలకు మరియు నిరుపేద ఆడబిడ్డలకు పెళ్లిళ్లు



**నేటి సాక్షి తొగుట.. (వడ్డే నరసింహులు):** పెళ్లి చేసే స్తోమత లేని నిరుపేద కుటుంబానికి చెందిన ఆడబిడ్డలకు జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వివాహాలు చేయబడును. నిరుపేద తల్లితండ్రుల ఆడబిడ్డలకు కుల మతాలకు అతీతంగా వారి యొక్క సంప్రదాయం బద్దంగా వారికీ (18)సంవత్సరాలు నిండి ఉండి వారికీ ఇష్టమైన వారితోనే వారి పెద్దల సమక్షంలో నిర్ణయించబడిన వివాహాలు మాత్రమే జరిపించబడును. ఈ వివాహంలో వారికీ పుస్తె మట్టలు, బొల్లు, బీరువా,కూలర్, డ్రెస్సింగ్ టేబుల్, డబల్ కాట్ రెడీమేడ్ మంచం, మరియు తదితర సామాను పెట్టబడును, అలాగే ఎవరు లేని అనాధ ఆడబిడ్డలకు కూడా వారి సొంత తల్లిదండ్రులు ఉంటే వారి వివాహం ఎలా జరిపించబడునో అలాగే అన్ని తామే అయ్యి సొంత అన్న లాగా వారి వివాహం అంతా వైభోగంగా జరిపిస్తామని ఈ నూతన వాధువరులకు వచ్చే ఎప్రెల్ నెలలో కాళేశ్వరంలో ఈ వివాహం జరిపిస్తామని ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి తెలియజేసారు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 8185036527

## లింగంపేట గ్రామంలో నీటి సమస్య తీర్చిన సర్పంచ్




**నేటి సాక్షి తొగుట.. (వడ్డే నరసింహులు):** ఎండల త్రీవత పెరగడం వలన రాజ కాలనీలో మంచినీటి సమస్య ఏర్పడడంతో లింగంపేట గ్రామ సర్పంచ్ గౌడుగు జయమ్మ నర్సింలు SC కాలనీకి బోర్ మోటార్ నుంచి ప్రతి ఇంటికి పైపు కనెక్షన్ ఇవ్వడం జరిగింది కార్యక్రమం ఉపసర్పంచ్ యాసరేణి మురళి, వార్డు సభ్యులు గౌడుగు అంజయ్య, వ్యాసరేని లావణ్య, Amc డైరెక్టర్ సయ్యద్ అన్సర్, గ్రామస్తులు పోశయ్య, మల్లేశం, మహేష్, షన్ను, ముత్తయ్య, ప్రశాంతు తదితరులు పాల్గొనడం జరిగిందిరి

## అభయ ఆంజనేయస్వామి కమిటీ అధ్యక్షుడిగా రవి గౌడ్



**నేటి సాక్షి,నారాయణపేట,(ఇమామ్ సాబ్):** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో గల హనుమాన్ వాడ అభయాంజనేయ స్వామి దేవాలయం పునర్నిర్మాణ యూత్ కమిటీ నీ ఆలయ ప్రధాన కమిటీ ఆధ్వర్యంలో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో మంగళవారం ఎన్నుకోవడం జరిగింది. గౌరవాధ్యక్షులుగా గుండ్రాతి రవి గౌడ్ అధ్యక్షులుగా ఉందేకోడ్ పట్నయ్య, ప్రధాన కార్యదర్శులుగా అడిగొని శేఖర్, ఆనంద్ భాస్కర్ లను ఉపాధ్యక్షులుగా ప్రవీణ్ కుమార్ రెడ్డి, గూప నరసింహులు, కర్లీ నిఖిల్, కడదాసు నరేష్, సురేందర్ రెడ్డి, ఉడిపి సురేష్, పాలెం రఘు, బొంత మోహన్ చిత్తనూరు రమేష్ లను కోశాధికారిగా లక్ష్మీకాంత్ లను ఎన్నుకోవడం జరిగింది.

## చెరువులో వ్యక్తి అనుమానత స్థితిలో మృతి



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి:** చెరువులో పడి ఓ వ్యక్తి అనుమానాతస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన మంగళవారం చౌడేపల్లి మండలంలో చోటుచేసుకుంది ,కుటుంబ సభ్యులు గ్రామస్తుల కథల మేరకు... మండలంలోని కాటిపేరు పంచాయతీ పలగార్లపల్లికి చెందిన, వెంకటరమణ 48 వ్యవసాయ కూలీల జీవిస్తున్నాడు ఈ క్రమంలో గత రెండు రోజుల నుంచి కనిపించకుండా పోయాడు కుటుంబ సభ్యులు చుట్టుపక్కల వెతికిన ప్రయోజనం లేకపోయింది .కాగా మంగళవారం సాయంత్రం పలగార్లపల్లి షుగర్ ఫ్యాక్టరీకి వెళ్లే మార్గంలో గల ఒక చెరువులో శవమై తేలాడు గుర్తించిన స్థానికులు అతని కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# సంబరంగా హోలీ వేడుకలు.. వీధులన్నీ రంగుల సందడి



**నేటి సాక్షి - కథలాపూర్,( రాధారపు నర్సయ్య ):** కథలాపూర్ మండల కేంద్రంతో పాటు సిరికొండ పరిధిలోని వివిధ గ్రామాల్లో మంగళవారం హోలీ పండుగను భక్తి, ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున నుంచే గ్రామాల్లో ఉత్సాహ వాతావరణం నెలకొని, ప్రధాన వీధులు రంగుల హరివిల్లులతో కళకళలాడాయి.

### రంగుల జల్లులు - ఆనంద కిలకిలలు

పిల్లలు, యువకులు, పెద్దలు తారతమ్యం లేకుండా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ సంబరాల్లో మునిగిపోయారు. ఇళ్ల ముందర గుమిగూడిన యువతులు, బాలబాలికలు గులాలులతో హోలీ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. గ్రామ వీధులన్నీ ఎరుపు, ఆకుపచ్చ, నీలం, పసుపు రంగులతో ముస్తాబై పండుగ శోభను మరింత పెంచాయి.

### సంగీత నృత్యాలతో సందడి

యువకులు డీజే సంగీతానికి అనుగుణంగా ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ పండుగను మరింత రంగులమయం చేశారు. కొందరు సంప్రదాయ పాటలతో హోలీ సంబరాలకు ప్రత్యేక శోభను చేకూర్చారు. చిన్నారులు నీటి తుపాకులతో ఆటలాడుతూ సందడి చేయగా, పెద్దలు పరస్పరం ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు పంచుకున్నారు.

### భారతీయ సంస్కృతికి ప్రతీక

హోలీ పండుగ భారతీయ సంస్కృతి, సౌహార్దానికి ప్రతీక అని గ్రామ పెద్దలు తెలిపారు. కుల, మత భేదాలు లేకుండా అందరూ కలసి జరుపుకునే ఈ పండుగ సామాజిక ఐక్యతను పెంపొందిస్తుందని పేర్కొన్నారు. పరస్పర ప్రేమ, ఆనందాన్ని పంచుకునే హోలీ వేడుకలు గ్రామాల్లో ఆహ్లాదకర వాతావరణాన్ని సృష్టించాయి.

# మా పోడు భూములకు పట్టాలివ్వాలి



- జేసిపిలతో గుంతలు తీస్తున్న ఫారెస్ట్ అధికార్లను అడ్డుకున్న గిరిజనులు
- ఆదివాసీ గిరిజనుల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వం
- మా గిరిజనులకు న్యాయం చేయాలి
- తుడుందెబ్బ అధ్యక్షులు చంద నవీన్

**నేటిసాక్షి,ములుగు ప్రతినిధి :** ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని కాల్వపల్లి గ్రామంలో ఎంగమ్మ చెరువు పరిధిలో గల ఉన్నటువంటి మా పోడు భూమిలో ఫారెస్ట్ అధికారులు జెసిపి లతో కందకాలు(గుంతలు)తవ్వుతుండగా కాల్వపల్లి గ్రామాస్థులు అడ్డుకున్నారు మా పోడు భూములు మాకే కావాలని ఆవేదన వ్యక్తం చేశారు ఈసందర్భంగా తాడ్వాయి తుడుందెబ్బ మండల అధ్యక్షులు చంద నవీన్,ఏటూరునాగారం తుడుందెబ్బ మండల అధ్యక్షుడు తాటి నిలాద్రీ మాట్లాడుతూ మా పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని గత 20సంవత్సరాలుగా ఉపాధిగా సాగు చేసుకుంటున్నామని మా పోడు భూములని ఫారెస్ట్ అధికారులు దౌర్జన్యంగా తీసుకోవటం పై మండిపడ్డారు గ్రామస్తులపైన ఫారెస్ట్ అధికారులు దాడులు చేయడం సరికాదని ఐదవ షెడ్యూల్ భూభాగంలో ఆదివాసీలకు రాజ్యాంగ కల్పించినటువంటి హక్కులను కాంగ్రెస్ ప్రభుత్వం కాలరాస్తుందని అన్నారు. ఫారెస్ట్ అధికారులు ఆదివాసీల హక్కులను ఉల్లంఘిస్తే ప్రజలు తిరుగుబాటు చేయక తప్పదని తమ బతుకుదెరువుకు ఆటంకం కల్పిస్తే ఫారెస్ట్ అధికారులను గ్రామాల్లోకి రానివ్వం అని అన్నారు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఆదివాసులు సాగు చేసుకుంటున్న పోడు భూములను కాపాడవలసిన బాధ్యత మీపై ఉంటుందని అలాగే పోడు భూములకు పట్టాలు మంజూరు చేయాలని అన్నారు.

# ఘనంగా ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం




- అడవుల రక్షణ మందరిది
- ఏటూరునాగారంలో అటవీ శాఖ అధికారుల బైక్ ర్యాలీ

**నేటిసాక్షి,ములుగు ప్రతినిధి :** ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా ఏటూరునాగారం మండల కేంద్రంలో ఫారెస్ట్ అధికారుల బైక్ ర్యాలీ ఘనంగా నిర్వహించారు ఏటూరునాగారం క్రాస్ రోడ్డులో ఉన్న ఫారెస్ట్ కార్యాలయం నుండి ఆర్టిసి బస్టాండ్ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏటూరునాగారం ఎఫ్ఆర్ఓ అబ్దుల్ రహమాన్ మాట్లాడుతూ అడవులను సంరక్షించడం మనందరి బాధ్యత అడవుల్లో నివసించే వన్యప్రాణులను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు ప్రకృతి ప్రసాదించిన ఔషధ మొక్కలు మానవాళికి అమూల్యమైన వరమని వాటిని రక్షించాల్సిన అవసరం ఉందని తెలిపారు.అడవుల్లో అగ్ని ప్రమాదాలు, వన్యప్రాణుల వేట, అడవుల నరికివేత వంటి అక్రమ కార్యకలాపాలను అరికట్టేందుకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాబోయే తరాలకు అడవులు, వన్యప్రాణులు, ఔషధ మొక్కలు అందేలా సంరక్షణ బాధ్యత మనందరిదని ఏటూరునాగారం ఎఫ్ఆర్ఓ రెహమాన్ అన్నారు.

# ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో దారుణం జూనియర్లపై సీనియర్ల దాడి


- ఐదుగురు విద్యార్థులకు తీవ్ర గాయాలు
- అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం!

**నేటి సాక్షి మహబూబాబాద్ :** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో జరిగిన ఘటన తీవ్ర ఆందోళనకు గురి చేసింది. విద్యార్థుల భద్రతకు ఆదర్శంగా ఉండాల్సిన పాఠశాల ప్రాంగణంలోనే జూనియర్ విద్యార్థులపై సీనియర్ విద్యార్థులు దాడికి పాల్పడిన ఘటన వెలుగులోకి రావడంతో తల్లిదండ్రులు, ప్రజలు షాక్కు గురయ్యారు. సమాచారం ప్రకారం, హాస్టల్‌లో చోటుచేసుకున్న చిన్న వివాదం తీవ్ర రూపం దాల్చి సీనియర్ విద్యార్థులు జూనియర్లపై దాడి చేసినట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో ఐదుగురు విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన విద్యార్థులను వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు సమాచారం. కొంతమందికి చేతులు, కాళ్లు, వెన్నుపూస వద్ద గాయాలైనట్లు తెలిసింది. పాఠశాలలో క్రమశిక్షణా వ్యవస్థ సరిగా అమలు కావడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. హాస్టల్ వార్డెన్లు, సిబ్బంది పర్యవేక్షణ లోపించడంతో ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని తోటి విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. “మా భద్రత ఎవరి బాధ్యత?” అంటూ విద్యార్థులు ప్రశ్నిస్తున్నారు. ఈ ఘటనపై తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పిల్లలను చదువుకోమని పంపితే భయంతో జీవించాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందని ప్రశ్నిస్తున్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, పాఠశాలలో సీసీ కెమెరాలు, కఠిన నిబంధనలు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పూర్తి స్థాయి విచారణ చేపట్టి, బాధ్యులపై చర్యలు తీసుకుంటారా? లేక మరొక ఘటన జరిగే వరకు వేచి చూస్తారా? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. విద్యార్థుల భద్రతపై ప్రభుత్వం తక్షణమే దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.









# హోలీ సంబరమా! శాడిజమా!?

## ఎక్కడా కనిపించని.. వసంతాల కేళీ
## ఇక ఎన్నటికీ కనిపించదేమో నాటి రంగేళీ
## ఇదా 'రంగుల ఆట'?


సంప్రదాయ రంగులు పక్కనెట్టి.. ఎగ్గులూ.. ఇంజనాయిల్లూ.. సిల్వర్ కలర్లూ.. డ్రైనేజీ బురద నీళ్లతో పండుగ





### ఒకప్పుడు..

రంగుల పండగంటే..ఓ సంబరం..
రంగుల పండగంటే..ఓ వసంతం..
రంగుల పండగంటే..ఓ సంప్రదాయం..
రంగుల పండగంటే..ఓ వరసైన మురిపెం..!!





### ఇప్పుడు..

రంగుల పండగంటే..
ఓ శాడిజం.. ఓ బెదిరింపు..
ఓ బీభత్సం.. ఓ జుగుప్స..
ఎక్కడా కనిపిచని ఆనందం.. నానాటికి హోలీ పండగంటే ప్రతీవాళ్లు ఇబ్బందిపడేలా మార్చేశారు!








**నిజానికిపుడు..** ప్రకృతిలో లభించే సహజ సిద్ధ రంగుల వాడాకాన్ని మాని కెమికల్ రంగులు వాడడం.. కోడిగుడ్లు తలపై కొట్టి శాడిజం ప్రదర్శిచడం పండగంటే ఓ రకమైన అసహ్యం ఏర్పడింది.








### ఇంకొందరైతే..

వెహికిల్స్ నుండి తొలగించిన ఆయిల్ ను.. పల్లెల్లో కందెన వంటి నల్లటి రంగులను ముఖాలకు పూసుకుంటూ విధంగా యువత ఆనందపడుతోంది.. ఇదే హోలీ అనే పరిస్థితి దాపురించింది.!!

### రేపటి తరానికి..

ఒకనాటి రంగుల పండగను పరిచయం చేయాలి.. నేపథ్యాన్ని వివరించాలి.. ప్రకృతిలో లభించే రంగులను వాడేలా ప్రోత్సహించాలి.. పండగంటే ఉత్సాహం చూపేలా తయరు చేయాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిదని చెప్పకతప్పదు.!!

**అప్పుడు కదా.. 'హాపీ హోలీ'.. అని చెప్పుకోవాలి.!!**



నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య)

